





నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

మంగళవారం 15 జూలై 2025

# దళారుల ప్రమేయం లేకుండా నేరుగా పోలీస్ స్టేషన్‌కు రండి...



## శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యం

మిగతా 3లో

## రాహుల్ గాంధీకి ఆహ్వాన పత్రిక అందజేసిన జగ్గారెడ్డి కుటుంబం



మిగతా 5లో

## స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ లో పాల్గొన్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి





మిగతా 8లో

## ఘనాపూర్ ఆనకట్టుకు నీటిని విడుదల చేయాలి





మిగతా 5లో

## ప్రజావాణికి 76 దరఖాస్తులు



మిగతా 5లో

## కేంద్ర బృందానికి వివరాలను క్షేత్ర స్థాయిలో అందించాలి

: జిల్లా కలెక్టర్ హైమావతి



మిగతా 4లో

# లోహిత్ సాయి హాస్పిటల్ పైన చర్యలు తీసుకోవాలి

## బీఎస్పీ సిద్దిపేట నియోజకవర్గ అధ్యక్షుడు పుల్లూరు ఉమేష్



సిద్ధిపేట ప్రతినిధి , మేజర్ న్యూస్ : బహుజన్ సమాజ్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రోజున ప్రజావాణిలో లోహిత్ సాయి హాస్పిటల్ పైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కి ఫిర్యాదు చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్దిపేట పట్టణంలోనీ గత కొంతకాలంగా లోహిత్ సాయి హాస్పిటల్లో ట్రీట్మెంట్ సరిగా ఇవ్వకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతు పైసలకు కక్కుర్తి పడుతున్నట్లు మండిపడ్డారు. హాస్పిటల్ పైన వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇటీవల సిద్దిపేట పట్టణానికి చెందిన అహ్మద్ ఇర్ఫాన్ ఉద్దీన్ అనే వ్యక్తి నడుచుకుంటూ హాస్పిటల్ కి వెళ్లగా అపెండెక్స్ అని చెప్పి డాక్టర్లు ఆపరేషన్ థియేటర్ కి తీసుకెళ్లి మళ్ళీ బీపీ ఎక్కువ అయింది ఎమర్జెన్సీ ఉందని చెప్పేసి హైదరాబాద్కు రిఫరీ చేయగా అక్కడ చికిత్స పొందుతూ ఆ వ్యక్తి మరణించడం జరిగిందన్నారు. ఇదే విషయమై ఆసుపత్రి సిబ్బందిని నిలదీయగా వారు పొంతనలేని సమాధానం చెప్తూ వారిని తప్పుదో పట్టించారనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు హాస్పిటల్లో గతంలో ఎన్నో జరిగిన జిల్లా వైద్యాధికారుల నిమ్మకు నీరెత్తినట్లు ఉంటూ మామూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపించారు. లంచాలు వసూలు చేస్తూ మాకేం తెలియదు అన్నట్టు చేతులు దులుపుకుంటున్నారనీ అన్నారు. తక్షణమే ఈ హాస్పిటల్ పైన విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే దీనిపైన పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట అసెంబ్లీ ఇన్చార్జి పంగా బాబు, స్వామి ,రాజు, మహేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల చుట్టే ప్రైవేటు వెంచర్లు

- గుట్టలపై ప్రకృతి అందాలు నాశనం
- అసైన్మెంట్ భూముల్లో మట్టి తరలింపు
- వెంచర్ అభివృద్ధి కోసం చెట్ల తొలగింపు
- పర్యావరణ నష్టం
- అనుమతులు లేని గేటెడ్ కమ్యూనిటీలు రైతులకు రహదారి సమస్యలు
- ప్రజాప్రతినిధులు,అధికారులు మౌనంగత పాలకుల అధికారుల నిర్లక్ష్యం

కొండాపూర్ మేజర్ న్యూస్ : కొండాపూర్ మండల పరిధిలో గుట్టల చుట్టూ ఉన్న పచ్చని చెట్లను తొలగించి, అక్కడి ప్రభుత్వ భూములను ఆక్రమిస్తూ వెంచర్లు వెలసిన విధానం . మాచేపల్లి, గంగారం, మహ్మదాపూర్, కోనాపూర్, మునిదేవునిపల్లి శివార్లలో గత పది సంవత్సరాలుగా ఈ అక్రమ వ్యాపారం కొనసాగుతోంది. ట్రిబుల్ ఆర్ పారిశ్రామిక పార్కులు రానున్నాయన్న సమాచారం లభించగానే కొందరు ప్రభావశీలులు ముందుగా ప్రైవేట్ భూములు కొనుగోలు చేసి వెంచర్లు ఏర్పాటు చేశారు. వాటికి ఆనుకుని ఉన్న ప్రభుత్వ అసైన్మెంట్ భూములపై ఆక్రమణ ప్రారంభించారు. అక్కడి



గుట్టలను తవ్వి, మట్టిని తరలించి, పచ్చని చెట్లను నరికేశారు. ఈ కార్యకలాపాలపై అధికారులు కన్నెత్తి చూడకపోవడం, గత పాలకుల నిర్లక్ష్యాన్ని స్పష్టంగా ఎత్తిచూపుతోంది. ప్రతి వెంచర్ చుట్టూ గోడలు నిర్మించి రైతుల రాకపోకలకు అడ్డంకులు కలిగిస్తున్నారు. అనుమతులు లేని గేటెడ్ కమ్యూనిటీలుగా వీటిని అభివృద్ధి చేశారు. కలెక్టర్కు ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి చర్యలు కనబడకపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఇటువంటి పరిస్థితుల్లో ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు కలసి స్పందించకపోతే – రేపటి తరాలకు చెట్లు కనబడకుండానే మిగిలే ప్రమాదం పొంచి ఉంది.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డుకు ఎంపికైన ఆస ముత్యం

## సెప్టెంబర్ 5న తిరుపతిలో నేషనల్ అవార్డు అందజేత..

దుబ్బాక మేజర్ న్యూస్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు–2025 అంబేద్కర్ సీనియర్ దళిత నాయకులు ఆస ముత్యం ఎంపికైనట్లు జాతీయ అవార్డు కమిటీ వారు ప్రకటించారు. అంబేద్కర్ సెలక్షన్ కమిటీ నేషనల్ చైర్మన్, బి.ఎస్.ఏ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ ఆహ్వాన పత్రాన్ని హైదరాబాదులోని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా నల్ల రాధాకృష్ణ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ అండ్ మైనార్టీ ల సాహిత్యాన్ని ముందుకు తీసుకు పోవడం కోసం బహుజన సాహిత్య అకాడమీ వారు ప్రతిఏటా ప్రజా ఉద్యమకారులకు సంఘ సేవకులకు రచయితలకు కవులకు స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డును అందజేయనున్నట్లు తెలియజేశారు. ఈ సంవత్సరం సెప్టెంబర్ 5వ తేదీన ఆంధ్రప్రదేశ్ తిరుపతిలో నిర్వహించే బహుజన సాహిత్య అకాడమీ 18వ నేషనల్ కాన్ఫరెన్స్ సందర్భంగా ఈ అవార్డును అందజేయనున్నట్లు తెలియజేశారు. సౌత్ ఇండియాలోని ఆరు రాష్ట్రాలైన తెలంగాణ ఆంధ్రప్రదేశ్ కర్ణాటక కేరళ తమిళనాడు అండ్ పుదుచ్చేరి రాష్ట్రాల నుండి సుమారుగా 600 మంది డెలిగేట్స్ ఈ కాన్ఫరెన్స్కు హాజరవుతారని తెలియజేశారు. అనంతరం అస




ముత్యం మాట్లాడుతూ ఈ అవార్డు ఎంపిక పత్రాన్ని అందజేసిన బి.ఎస్.ఏ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ హనుమండ్ల విష్ణు అవార్డ్ సెలక్షన్ కమిటీ మెంబర్ కుంభాల రవీందర్ లకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

# గిరిజనులకు అందని ప్రభుత్వ సంక్షేమ పథకాలు

### జిల్లాలో గిరిజన సంక్షేమ కార్యాలయం ఏర్పాటు చేయాలి నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి పత్రం అందజేత

సిద్దిపేట మేజర్ న్యూస్: సిద్ధిపేట జిల్లాలో గిరిజన సంక్షేమ కార్యాలయం లేకపోవడం వల్ల క్షేత్రస్థాయిలో గిరిజనులకు సంక్షేమ పథకాలు అందడం లేదని నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కెమ్మసారం శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఎన్ టి ఎఫ్ సిద్దిపేట జిల్లా ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరాయ ఎల్లం తో కలిసి సిద్దిపేట సమీకృత కలెక్టరేట్ లో గిరిజన సంక్షేమ కార్యాలయం ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమావతికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా ఏర్పడి ఎనిమిది సంవత్సరాలు గడిచినా కూడా నేటికి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో గిరిజన సంక్షేమ కార్యాలయం ఏర్పాటు చేయలేదన్నారు. గిరిజన ప్రజల కై ప్రభుత్వం కేటాయించిన సంక్షేమ పథకాలకు సరైన సూచనలు, సలహాలు ఇచ్చేవారు లేకపోవడం వలన తాము ఉద్యోగ, ఉపాధి, సంక్షేమ పథకాలకు దూరమవుతున్నామన్నారు. విద్యార్థులకు అందిస్తున్న పథకాలలో ఉపకారవేతనాల వివరాల్లో తప్పులున్నా,దఫిర్యాదు చేయాలన్నా కూడా సిద్దిపేట జిల్లాలో అధికారులు లేకపోవడం వల్ల సంగారెడ్డి వరకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అలాగే రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో గిరిజనులకు ప్రాతినిథ్యం ఇవ్వాలని,

ప్రతి గ్రామంలో ఎరుకల సమాజం ఉన్నప్పటికీ రాజకీయంగా ఎలాంటి



అవకాశాలు అందడం లేదని వారిని గుర్తించాలని కోరినట్లు తెలిపారు.

# సిఎం సహాయ నిది చెక్కు అందజేత

## మాజీఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కృష్ణ యాదవ్



మారుకుక్ మేజర్ న్యూస్ : సీఎం సహాయ నిది పేదలకు అర్థికంగా ఎంతో దోహదపడుతుందని ఎంపీటీసిల ఫోరం మర్కుక్ మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు రాజమైన కృష్ణ యాదవ్ అన్నారు. సోమవారం మండలం పరిధిలోని కాశిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన కొట్యాల శీరషకు రూ,, 39.వేల సీఎం సహాయ నిధి చెక్క రాగా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు . ఈ కార్యక్రమంలో నాయకులు మాధరి బాలనర్సయ్య, సంతోష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరవేయాలి



మద్దూర్/మేజర్ న్యూస్ : రానున్న స్థానిక పంచాయతీ ఎన్నికలు బిఆర్ఎస్ ను గెలిపించి గులాబీ జెండా ఎగరవేయాలని పార్టీ ఇంచార్జ్ నిమ్మ రాజీవ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం మద్దూరు మండల కేంద్రంలో బిఆర్ఎస్ మద్దూరు మండల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ప్రజలే గుణపాఠం చెప్తారని అన్నారు. బిఆర్ఎస్ గెలుపు కోసం ప్రతి నాయకుడు కార్యకర్త కష్టపడి పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు మలిపెద్ది మల్లేశం, గ్రామ శాఖ అధ్యక్షులు దామెర మల్లేశం, మాజీ ఎంపిటిసి బూరుగు నరసింహులు, మండల నాయకులు బొల్లు చంద్రమౌళి బోయిని మనోహర్, బొప్ప నాగయ్య, సిద్ధిక్, పిడిశెట్టి గౌరీశ, రాచకొండ సాయిలు, రావుల ఉమేష్, పవన్, నరేష్, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అనారోగ్యంతో పంచాయతీ కార్యదర్శి ఎల్లయ్య మృతి



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని సంగపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి గా విధులను నిర్వహిస్తున్న ఎల్లయ్య(46) అనారోగ్యంతో సోమవారం ఆయన స్వగృహం పెద్దపూర్ లో మరణించడం జరిగింది, ఎల్లయ్య మరణ వార్త విని మండల అధికారులు,సిబ్బంది,పంచాయతీ కార్యదర్శులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు తదితరులు ఆయనకు నివాళులు అర్పించి,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# దళారుల ప్రమేయం లేకుండా నేరుగా పోలీస్ స్టేషన్ కు రండి
# శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యం

**- డ్రగ్స్ ఇతర మత్తు మాదక పదార్థాల పై ఉక్కు పాదం మోపూతం - బాధితులకు న్యాయం చేయడం నా బాధ్యత - ఈవిటీజింగ్ కు పాల్పడే అకతాయిల తటతీస్తా - సామాన్య వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చా - ఇష్టంతో కష్ట పడి చదివి పోలీస్ ఉద్యోగానికి వచ్చాను - మొదటి ప్రయత్నంలోనే సక్సెస్ అయ్యాను - మిర్ దొడ్డికి మొదటి మహిళ ఎస్ ఐ గా రావడం గర్వంగా ఉంది - అందరు సహకరించాలి. సహకారాన్ని పొందాలి - సూర్య ఇంటర్వ్యూ లో మిర్ దొడ్డి ఎస్ ఐ ఏముండ్ల సమత**

సూర్య: దుబ్బాక : పేద ప్రజలకు న్యాయం చేయాలనే తపన..ఇష్టం ఆమెను పోలీస్ ఉద్యోగం వైపు నడిపించింది. చదివింది ఇంజనీరింగ్ ఎన్నో ఉద్యోగాలు వచ్చిన సేవా చేయాలనే సంకల్పంతో సబ్ ఇన్స్పెటర్ ఉద్యోగం సాధించింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా చొప్పదండి గ్రామానికి చెందిన సమత సామాన్య వ్యవసాయ రైతు కుటుంబంలో జన్మించింది. ఎంతో కష్టపడి చదివి మొదటి ప్రయత్నంలోనే ఎస్ ఐ ఉద్యోగాన్ని సాధించారు. ఇటివల ట్రైనింగ్ పూర్తి చేసుకొని మిర్ దొడ్డి పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ గా ఉద్యోగా బాధ్యతలు స్వీకరించారు. నామీద నమ్మకంతో మిర్ దొడ్డి ఎస్ ఐ గా బాధ్యతలు ఇచ్చిన కమిషనర్ అనురాధకు కృత్ణతలు తెలుపుతు విది నిర్వహణలు సక్రమంగా నిర్వహిస్తానని తెలిపారు. డ్రగ్స్ ఇవిటీజింగ్ వాటిపై ఉక్కు పాదం మోపుతామని చెప్పారు. బాధితులు దళారులను ఆశ్రయించకుండా నేరుగా పోలీస్ స్టేషన్ కు రావాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా పని చేస్తానని చెపుతున్న ఎస్ ఐ సమతతో సూర్య ఇంటర్వ్యూ విశేషలివి..:లి మీ కుటుంబ నేపథ్యం ఏమిటి.. ఎస్ ఐ: మాది సామాన్య వ్యవసాయ కుటుంబం.తల్లిదండ్రులు బీ రయ్య భూదవ్వ వ్యవసాయ పనులు చేస్తుంటారు. పాఠశాల విద్యనుండి ఇంటర్ వరకు చొప్పదండిలో చదివాను. అనంతరం బీ టెక్ కరీంనగర్ లో పూర్తి చేశాను. లిపోలీస్ ఉద్యోగం ఎంచుకోవడానికి కారణం... ఎస్ ఐ: చదువు పూర్తి చేసిన తర్వాత ఉద్యోగాల అన్వేషణలో బాగంగా నాకు ఎంతో ఇష్టమైన పోలీస్ ఉద్యోగం లో చేరాలని నిర్ణయించుకున్నాను. ఈ ఉద్యోగం ద్వారా ఎంతో మందికి సేవచేసే అవకాశం కలుగుతుందని భావించాను.

2022లో ఎస్ ఐ పోస్టుల నోటిఫికేషన్ విడుదల అయింది. ఉద్యోగం సాధించాలనే పట్టుదలతో చదివాను.2023లో రిజల్ట్ వచ్చాయి. మొదటి ప్రయత్నంలోనే ఉద్యోగనికి ఎంపికైయ్యాను. అనుకున్న ఉద్యోగాన్ని సాధించి నా కల నెరవేర్చుకున్నాను..లి నేరాల నియంత్రణకు ఎలాంటి చర్యలు తీసుకోబోతున్నారు... ఎస్ ఐ: పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలకు పెద్దపీట వేస్తాం. అనుమానస్పద వ్యక్తులు గ్రామాలలో సంచరిస్తుంటే మాకు వెంటనే సమచారం అందించాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తామని మహిళలు విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే ఆకతాయిల తట తీస్తామన్నారు..లిసామాన్యులకు న్యాయం జరుగుతుందని బరోసా ఇవ్వగలరా.. ఎస్ ఐ: తప్పకుండా బాధితులు దళారులను ఆశ్రయించకుండా నేరుగా పోలీస్ స్టేషన్ వచ్చి వారి సమస్యను మా దృష్టికి తెస్తే వారికి న్యాయం జరిగే విధంగా చేస్తాం.. లిరోడ్డు ప్రమాదాల నివారణకు ఏవిధమైన చర్యలు తీసుకుంటారు..



ఎస్ ఐ: ఇటివల అదికంగా రోడ్డు ప్రమాదాలు డ్రంక్ అండ్ డ్రైవ్ లే కారణమని తమ దృష్టికి వచ్చిందని రెగ్యులర్ గా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తాం గ్రామాలలో అక్రమంగా బెల్ట్ షాప్ లు నిర్వహిస్తే బెల్ట్ షాప్ లపై దాడులు చేస్తాం. వాటి నియంత్రణకు ప్రత్యేక వ్యూహంతో ముందుకు వెళ్తాం. టు వీలర్ నడిపే వారు తప్పకుండా హెల్మెట్ ధరించాలి. రోడ్డు నిబంధనలు పాటించాలి. ప్రమాదాల నివారణ కోసం ప్రజలకు అవగాహన కల్పిస్తాం.. లిగ్రామాలలో శరవేగంగా పాకుతున్న డ్రగ్స్ కల్చర్ ను ఏవిధంగా ఆరి కడతారు. ఎస్ ఐ: కల్తీ కల్లు డ్రగ్స్ వాడకం వల్ల ఏర్పడే దుష్ప్రభావాలపై గ్రామాలలో యువతను భాగస్వాములను చేసి పోలీస్ శాఖ ద్వారా యాంటీ డ్రగ్స్ ప్రోగ్రాములు నిర్వహిస్తాం. ప్రజలు స్వచందగా ముందుకు వచ్చి డ్రగ్స్ కలిగి ఉన్న విక్రహిస్తున్న సమాచారం ఇవ్వాలని వారి వివరాలు గోప్యంగా ఉంచుతాం.. లినేరాల నియంత్రణలో కీలకమైన సి సి కెమెరాలు చాలా గ్రామాలలో పని చేయని స్థితి లో ఉన్నాయి.. ఎస్ ఐ: గ్రామాలలో వ్యాపారులు ప్రజా ప్రతినిధులు సి సి కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని రాబోయే రోజుల్లో వారి భాగస్వామ్య తో పని చేయని వాటిని రిపేర్ చేయడం లేని చోట్ల ఏర్పాటు చేయడం జరుగుతుంది.. లిమీ ట్రైనింగ్ ఏలా సాగింది.. ఎస్ ఐ: మొదట పోలీస్ అకాడమీలో ఒక్క సంవత్సరం శిక్షణ పూర్తి చేసుకుని తర్వాత ట్రైనింగ్ లో బాగంగా ములుగు జగదేవ్ పూర్ చేర్యాల పోలీస్ స్టేషన్ లలో పని చేశాను. మొత్తం 21నెలలో పూర్తి స్థాయి ట్రైనింగ్ పొందాను. మొదటి ఎస్ ఐ పోస్టింగ్ మిర్ దొడ్డికి రావడం ఇక్కడ పోలీస్ స్టేషన్ ఏర్పడినప్పటి నుంచి విధులు నిర్వర్తిస్తున్న దాంట్లో మొదటి మహిళా ఎస్ ఐ గా రావడం సంతోషంగా ఉంది.

# హనుమంతరావు సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన
## ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ మోహన్ నాయక్

రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని జెడ్ చెరువు తండా గ్రామంలో సోమవారం ప్రముఖ సంఘ సేవకుడు డాక్టర్ మోహన్ నాయక్ ను మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సమక్షంలో కాంగ్రెస్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ పేదలకు సేవా కార్యక్రమాలు చేసేవారు రాజకీయంలో రావడం శుభ పరిణయం అన్నారు. కాంగ్రెస్ పార్టీ కలర్ పూసి వదిలేసేది కాదని కార్యకర్తలను గుండెల్లో పెట్టి చూసుకుంటామన్నారు. నాతో ఉన్నవారు కొందరు బస్సు ఎక్కుతుంటారు. మరికొందరు బస్సు దిగుతుంటారు కానీ నాతో మంచి వారు ఉండటం వారికి హ్యాట్సాఫ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న కార్యకర్తలను ఎల్లవేళలా అండగా ఉంటామని మెదక్ రామయంపేట నియోజకవర్గం ప్రజలు మైనంపల్లి హనుమంతరావు కుటుంబానికి రాజకీయ బిక్ష పెట్టారని వారిని కడుపులో పెట్టి చూసుకుంటామన్నారు. నేను చేసిన సంక్షేమ కార్యక్రమాలు ఎవరు చేయలేరని నిరుపేద కుటుంబాలకు మైనంపల్లి కుటుంబం ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. ఎన్నికలలో తాగిపించడం తినిపించడం నా స్టైల్ కాదని ప్రజలకు సేవ చేయడమే లక్ష్యమన్నారు. మెదక్ ఏడుపాయల వన దుర్గ మాత అమ్మవారికి ఏ ముఖ్యమంత్రి దర్శించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పిలిపించి అమ్మవారి దర్శన భాగ్యాన్ని కల్పించి 35 వేల కోట్ల నిధులు ఇచ్చిన ఘనత ప్రభుత్వానికే దక్కిందన్నారు. 29వేల కోట్లు మెదక్ చర్చికి కేటాయించిందన్నారు. అవసరానికి వాడుకునే వారు బీఆర్ఎస్ పార్టీ అని ఆంధ్ర వాళ్ళతో స్నేహం చేసిన వారు మీరు కాదా అని బిఅర్ఎస్ నాయకులను ప్రశ్నించారు. పార్టీ వ్యక్తిగతంగాఈనెల 17న మెదక్ లో టీపీసీసీ అధ్యక్షులు ఇన్చార్జి మంత్రి వివేక్ ఆధ్వర్యంలో డాక్టర్ మోహన్ నాయక్ తో పాటు మాజీ సర్పంచులు సుమారు 2000 మందితో కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించడం జరుగుతుందన్నారు.రానున్న స్థానిక





ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగరవేసేలా ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని సూచించారు.అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన డాక్టర్ మోహన్ నాయక్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో మైనంపల్లి హనుమంతరావు సూచనల మేరకు పార్టీ అధిష్టానానికి కట్టుబడి ఉండి పార్టీలో పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ అమరసేనారెడ్డి, నసీరుద్దీన్,పంజా మహేందర్, కొమ్మటసత్యనారాయణ,చంద్రపాల్,నాగరాజు,దేమే యాదగిరి,సరాఫ్ యాదగిరి, కొమ్మాట బాబు, ఆకుల బాలయ్య, బాజా రమేష్, రవీందర్ రెడ్డి,సామల మహేష్,యూత్ అధ్యక్షులు రాంచందర్ నాయక్, శ్రీనివాస్ నాయక్,రిషికేష్, లక్ష్మణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# చల్మెడ లో గ్రామదేవతలకు బోనాలు




రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో ఆదివారం ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని గ్రామస్తులందరీ సహకారంతో కులాలకు అతీతంగా గ్రామదేవతలకు బోనాలను సమర్పించారు. ఈ కార్యక్రమానికి మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ముఖ్యఅతిథిగా హాజరై ఆలయంలో అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో గత 5 సంవత్సరాల నుండి అన్ని కుల సంఘాల వారి ఆధ్వర్యంలో గ్రామదేవతలకు ప్రతి సంవత్సరం లస్కర్ బోనాలను పురస్కరించుకొని గ్రామస్తులందరము కలిసి ధూప దీప నైవేద్యాలతో గ్రామదేవతలకు బోనాలు సమర్పిస్తామన్నారు. అ గ్రామదేవతల అమ్మవారి కృపతో గ్రామ మండల ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని పాడిపంటలు సుభిక్షంగా పండాలని గ్రామదేవతలకు వేడుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు స%శీ%గేపు నారాయణ, అధ్యక్షులు బాజా నాగరాజు, బొమ్మెన మల్లేశం బిక్షపతి, కాంగ్రెస్ నాయకులు తాజా మాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు,ముత్యం రెడ్డి,మండల అధ్యక్షులు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,ఆలయ కమిటీ చైర్మన్ అక్క పల్లి రాంరెడ్డి, బాజా రమేష్, తాజా మాజీ ఉప సర్పంచ్ తుమ్మల రమేష్,పంజామహేందర్ నసీరుద్దీన్,కొమ్మట సత్యనారాయణ,మధు,గరుగుల శ్రీనివాస్, దేమే యాదగిరి, సుప్రభాత రావు,అల్లాడి వెంకటేష్,తుమ్మల రమేష్, అబ్బా రెడ్డి,శ్రీధర్ రెడ్డి, లక్ష్మణ్ గౌడ్, బొమ్మెన శ్రీనివాస్,తిరుపతి,కరుణాకర్ రెడ్డి, నర్సింలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహంకాళమ్మకు బోనాలు



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలో ఆదివారం మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో మహంకాళమ్మ తల్లి ఆలయంలో అభిషేక కార్యక్రమాలు చేపట్టామని గ్రామ పురోహితులు వేలేటి విశ్వేశ్వర శర్మ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని సికింద్రాబాద్ ఉజ్జయిని మాత మహంకాళమ్మ బోనాల సందర్భంగా ప్రతి సంవత్సరం గ్రామంలో మున్నూరు సంఘ సభ్యులు అమ్మవారికి ధూప దీప నైవేద్యాలతో ఊరేగింపుగా తరలి అమ్మవారికి బోనాలను సమర్పిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మండల ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ఎన్నిక



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : పెద్దశంకరంపేట మండల నూతన ఆర్యవైశ్య సంఘంను సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా కన్నయ్యగారి రమేష్, ప్రధాన కార్యదర్శిగా శివశంకర్, కోశాధికారిగా బెజుగం అమర్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారిని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, నాయకులు బూత్కూరి సుభాష్, శంకర్ గౌడ్ దుర్గేష్, జయరాజ్, పోషెట్టి తదితరులున్నారు.

# కేంద్ర బృందానికి వివరాలను క్షేత్ర స్థాయిలో అందించాలి

## : జిల్లా కలెక్టర్ హైమావతి




సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్:జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో చేపట్టిన పథకాల పరిశీలనకు కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జోసెఫ్ మరియు వినోద్ ల నేతృత్వంలో జిల్లాకు వచ్చిన బృందం సభ్యులు సోమవారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ హేమావతి తో సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లాలో వారు క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించాల్సిన వివిధ పనులపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర గ్రామీణ అభివృద్ధిశాఖ పంపించిన బృందం ఈ నెల 14 నుండి 24 వరకు జిల్లాలోని బెజ్జంకి, అక్కన్నపేట, కొమరవెల్లి మండలాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి ఎంఎన్ఆర్ఇజిఎస్, పింఛన్లు, వాటర్ షెడ్, గ్రామీణ సడక్ యోజన, పీఎం ఆవాస్ యోజన, గ్రామపంచాయతీలు, అర్బేటి తదితర 12 రకాల పథకాల అమలను క్షేత్రస్థాయిలో పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడి కేంద్ర ప్రభుత్వ గ్రామీణభివృద్ధి శాఖకు అందజేస్తారని అన్నారు.ఆయా మండలాల్లో ఎంపీడీవోలు, ఎంపీఓలు, ఏపీఎంలు, ఏపీవోలు సంబంధిత ఇతర అధికారులు అందుబాటులో ఉండి జిల్లాలో అమలవుతున్న సంబంధిత పథకాలను క్షేత్రస్థాయిలో చూపించి వివరాలను అందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు గరీమ అగ్రవాల్, అబ్దుల్ అమీద్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, పిడి హౌసింగ్ దామోదర్ రావు, ఎల్డిఎం హరిబాబు, పంచాయతీరాజ్ ఇఇ లు చిరంజీవి, శ్రీనివాస్ రెడ్డి, డిపిఓ దేవకీదేవి, డివిజనల్ పంచాయతీ అధికారులు, డిఆర్డిఓ కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# శాంతి భద్రతలకు పెద్ద పీట వేయాలి : పోలీస్ కమీషనర్ అనురాధ

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : సిద్ధిపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్ ఐ గా బాధ్యతలు చేపట్టిన మహమ్మద్ ఆసీఫ్ సోమవారం రోజున సిపి అనురాధ ను మర్యాదపూర్వకంగా కలసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా సిపి ఆయనను అభినందించారు. శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలని సిపి మాట్లాడుతూ అన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉ ఒడి విధులు నిర్వహించాలని సూచించారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని అన్నారు. నూతన చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని, పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి దరఖాస్తుపై విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల రక్షణకు పెద్దపీట వేయాలని తెలిపారు. నేను సైతం కార్యక్రమం ద్వారా గ్రామాలలో పనిచేయని సీసీ కెమెరాలు గ్రామస్తులు మరియు వ్యాపారస్తులతో కలసి వెంటనే రిపేర్ చేయించాలని సూచించారు. గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని తెలిపారు. రోడ్డు



ప్రమాదాల నివారణ గురించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకోవాలని అన్నారు. తరచుగా గ్రామాలను సందర్శించాలని తెలిపారు. విపిఓ వ్యవస్థను మరింత మెరుగుపరిచి సూచించారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజావాణి

### కొండాపూర్ తాసిల్దార్ కార్యాలయంలో ప్రారంభమైన ప్రజావాణి తొలిరోజే మంచి స్పందన : తహసిల్దార్ అశోక్



కొండాపూర్ మేజర్ న్యూస్ : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజల సమస్యలు స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు చేపట్టిన ప్రజావాణి కార్యక్రమం సోమవారం కొండాపూర్ మండలం తాసిల్దార్ కార్యాలయంలో ప్రారంభమైంది. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు హాజరై ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా మల్కాపూర్ పెద్ద చెరువు నుండి గిర్మాపూర్ ప్రాంత రైతుల పొలాలకు నీటిని విడుదల చేయాలంటూ రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షుడు పట్లోళ్ల మల్లేశం ఆధ్వర్యంలో తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. తహసిల్దార్ అశోక్ మాట్లాడుతూ, "ప్రజల సమస్యల పరిష్కారమే ప్రజావాణి కార్యక్రమం ఉద్దేశం. తొలిరోజే ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. అన్ని శాఖల అధికారులు హాజరై సమస్యలు పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి," అని తెలిపారు ఎంపీడీవో సత్తయ్య యాదవ్. సిడిపిఓ చంద్రకళ. ఇరిగేషన్ ఏ ఈ సుమంత్ రెడ్డి. పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాస్ రెడ్డి. ఎంఈఓ దశరథ్. ఎంపీ ఓ శ్రీనివాస్. వివిధ శాఖల అధికారులు దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

# పెండింగ్ పనులపై ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సమీక్ష



సంగారెడ్డి మేజర్ న్యూస్ : సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సోమవారం తన క్యాంపు కార్యాలయంలో పబ్లిక్ హెల్త్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. **టియుఎఫ్ఐడిసి** నిధుల ద్వారా సంగారెడ్డి మరియు సదాశివపేట పట్టణాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఆయన సమగ్రంగా సమీక్షించారు.ఈ సందర్భంగా అమృత్ జల పథకం కింద మంజూరైన పనుల పురోగతిపై ఎమ్మెల్యే ప్రశ్నలు సంధించారు. సంగారెడ్డి పట్టణానికి ₹44 కోట్లు, సదాశివపేటకు ₹ 8.5 కోట్లు వ్యయంతో అమృత్ జల పథకం ద్వారా చేపట్టిన పనుల పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇంకా పూర్తి కాకుండా పెండింగ్‌లో ఉన్న 9 ముఖ్యమైన పనులపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో సంబంధిత సూపరింటెండెంట్ ఇంజినీర్ తో టెలిఫోన్ ద్వారా మాట్లాడి, పెండింగ్ పనుల వివరాలను అడిగి, వాటిని త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. ప్రజలకు అవస్థలు కలగకుండా, నీటి సరఫరా వంటి మౌలిక అవసరాలను వెంటనే తీర్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కృష్ణమోహన్, ఇతర అధికారులతో పాటు పలు శాఖల ప్రాజెక్టులపై చర్చ జరిపారు.

# దివ్యాంగుల గోడు ప్రభుత్వం పట్టించుకోదా

### - ఈ నెల 16న సిద్దిపేటలో దివ్యాంగుల సన్నాహక సమావేశం

#### : ముఖ్య అతిథిగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రాక



సిద్దిపేట మేజర్ న్యూస్: ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చినట్టుగా దివ్యాంగులకు నెలకు 6,000 రూపాయల చేయూత,ఆసరా పెన్షన్లను నాలుగు వేలకు పెంచాలని దివ్యాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు దండు శంకర్,ఎమ్మార్పీఎస్ నాయకులు మల్లిగారి యాదగిరి డిమాండ్ చేశారు.సోమవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ దివ్యాంగుల హక్కుల సాధనకై ఆగస్టు 13న హైదరాబాదులో దివ్యాంగుల సింహగర్జన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ మేరకు దివ్యాంగుల సింహగర్జన కార్యక్రమం విజయవంతం చేయడం కోసం సిద్దిపేటలో ఈనెల 16న సన్నాక సమావేశం నిర్వహిస్తున్నామన్నారు.ఈ సన్నాహక సమావేశంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పాల్గొంటారని చెప్పారు.సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఆర్ఎస్ మెట్రో గార్డెన్లో జరిగే ఈ సన్నాహక సమావేశంలో చేయూత,ఆసరా,దివ్యాంగుల పెన్షన్ దారులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిట్టెల సంపత్, బొంగోని శ్రీశైలం,జింక యాదగిరి,పిడిశెట్టి నారాయణ,అసర్ల రమేష్,సిద్దిపేట జిల్లా ఎమ్మార్పీఎస్, ఎవస్పీ కో-ఇంచార్జి పెర్క పర్శ రాములు,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ముక్కపల్లి కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

# పోరాటానికి దక్కిన ఫలితం

### - 30 ఏళ్లకు పెద్ద చెరువులలో కన్‌సాన్‌పల్లి
### - ముగిసిన పెద్దాపూర్ - కన్‌సాన్‌పల్లి గ్రామాల చెరువు వివాదం
### - 33 మంది మత్యకారులకు సభ్యత్వం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ





అందోల్ మేజర్ న్యూస్: గత కొన్ని సంవత్సరాలుగా మత్స్యకారులు తమ చెరువులో చేపలు పట్టుకునేందుకు చేసిన పోరాటాలకు ఫలితం దక్కిందని ఆ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కన్‌సాన్‌పల్లి-పెద్దాపూర్ గ్రామాల సరిహద్దులో విస్తరించి ఉన్న ఉన్న పెద్ద చెరువులో కన్‌సాన్‌పల్లి గ్రామంలోని మత్స్యకారులకు సభ్యత్వం కోసం గత 30 ఏళ్లుగా పోరాడుతున్నారు. ఎట్టకేలకు ప్రభుత్వం కన్‌సాన్‌పల్లి గ్రామానికి చెందిన మత్స్యకారుల సంఘానికి చెందిన 33 మంది సభ్యులకు పెద్దాపూర్‌లో చేపలు పట్టేందుకు అవకాశం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులు రెండు రోజుల క్రితం కన్‌సాన్‌పల్లి మత్స్యసహకార సంఘానికి జిల్లా మత్స్యకారుల సహకార సంఘం అధ్యక్షుడు జి.నర్సింలు ఉత్తర్వు కాపీనీ అందజేసారు. దీంతో గ్రామంలోని మత్స్యకారుల కుటుంబాల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ సందర్భంగా గ్రామంలో స్వీట్లు పంచుకున్నారు. మత్స్యకారులు జిల్లా అధ్యక్షుడు నర్సింలును, సంఘ పెద్దలను శాలువాలతో సత్కరించారు. పెద్దాపూర్ పెద్ద చెరువులో సభ్యత్వం కోసం గతంలో రెండు గ్రామాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొనేది. కోర్టు కేసులు కూడా నమోదయ్యాయి. ఎట్టకేలకు కన్‌సాన్‌పల్లి గ్రామస్తులకు పెద్దచెరువులో సభ్యత్వం లభించడంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. స్థానికంగా ఈ విషయమై చర్చనీయాంశమైంది. కన్‌సాన్‌పల్లి గ్రామ మత్స్యకారుల సంఘం ఆ్యధ్యక్షుడు ఈశ్వరయ్య, పూర్వ అధ్యక్షులు అంజయ్య, రమేశ్, కృష్ణ, దుర్గయ్య, సత్తయ్య, ఈశ్వర్, వెంకయ్య, సంగమేశ్, సభ్యులు మహిపాల్, మల్లేశం, మాణిక్యం, చంద్రయ్య, ప్రవీణ్, నర్సింలు, అంతయ్య, సదానందం, మాణయ్య, కిష్టయ్యతో పాటు పలువురు సంబరాల్లో పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీకి ఆహ్వాన పత్రిక అందజేసిన జగ్గారెడ్డి కుటుంబం





సంగారెడ్డి మేజర్ న్యూస్ : ఢిల్లీ లో సోమవారం ఉదయం ఒక మధుర సంఘటన చోటుచేసుకుంది. సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే తూర్పు జగ్గారెడ్డి తన కుమార్తె జయ రెడ్డి పెళ్లికి సంబంధించిన ఆహ్వాన పత్రికను వ్యక్తిగతంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి అందించారు. ఆగస్టు 7న సంగారెడ్డిలో జరగనున్న కుమార్తె వివాహానికి రావాల్సిందిగా రాహుల్‌ను ఆహ్వానిస్తూ, ఆయన సమయాన్ని కోరారు. ఈ సందర్భంగా జరిగిన ముచ్చటలో కుటుంబ సంబంధాలు, తెలంగాణ రాజకీయాలపై సత్సంభాషణ చోటుచేసుకున్నట్లు సమాచారం.

ఈ కార్యక్రమానికి జగ్గారెడ్డి తో పాటు ఆయన సతీమణి, టీజీఐఐసీ ఛైర్‌పర్సన్ నిర్మలారెడ్డి, కుమార్తె జయ రెడ్డి, కుమారుడు దత్తు రెడ్డి హాజరయ్యారు. పెళ్లి పత్రిక అందజేయడమే కాకుండా, తమ కుటుంబ ఆనందాన్ని రాహుల్ గాంధీతో పంచుకున్న ఈ సందర్భం స్నేహపూరిత వాతావరణాన్ని కలిగించింది.రాహుల్ గాంధీ కూడా ఆహ్వాన పత్రిక స్వీకరించి, జగ్గారెడ్డి కుమార్తెకు శుభాకాంక్షలు తెలిపారు. అవసరమైతే వివాహానికి హాజరయ్యే ప్రయత్నం చేస్తానని చెప్పారు.

# ప్రజావాణికి 76 దరఖాస్తులు





సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి : ప్రజావాణి లో వచ్చే దరఖాస్తు లకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య అన్నారు . జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి 76 దరఖాస్తులు అందాయని కలెక్టర్ తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, మాధురి , డి ఆర్ ఓ పద్మజ రాణి, స్వయంగా స్వీకరించి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తు లను ఎప్పటికప్పుడు సంబంధిత శాఖల అధికారులు సమగ్ర విచారణ చేసి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా వాణి కార్యక్రమానికి ప్రజలు ఎంతో ఆశతో వస్తుంటారని, వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వ యంత్రాంగం అన్ని విధాల సమిష్టిగా చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ జానకి రెడ్డి, డిపిఓ సాయిబాబా, జిల్లా సంక్షేమ అధికారిని లలిత కుమారి, వివిధ శాఖల జిల్లా అధికారులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# చరిత్రలో నిలిచే కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు

- పది సంవత్సరాల తర్వాత రేషన్ కార్డుల పంపిణీ
- బీసీలకు 42% రిజర్వేషన్ అమలు
- తెలంగాణ పథకాలు దేశానికి మార్గదర్శకం
- కాంగ్రెస్ సీనియర్ నాయకులు పట్లోళ్ల భాస్కర్ రెడ్డి

కొండాపూర్, మేజర్ న్యూస్ : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల కోసం గుండెతో పనిచేస్తోందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పట్లోళ్ల భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు.

పది సంవత్సరాల విరామం తర్వాత పేదలకు నూతన రేషన్ కార్డులు అందించడంతో వారి కళ్లలో ఆనందం కనిపిస్తోందని చెప్పారు.

రాష్ట్రంలోని బీసీ ప్రజలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడం కేవలం కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యమైందని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సంక్షేమం, ప్రజాస్వామ్య విలువలకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని స్పష్టం చేశారు.

"ఈరోజు పేదవాడికి ప్రభుత్వం పక్కగా ఉండటం గొప్ప విషయం. కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్న విశ్వాసం ప్రజల్లో స్పష్టంగా కనిపిస్తోంది" అని భాస్కర్ రెడ్డి అన్నారు.



## నిరుపయోగంగా ఉన్న అగ్ని మాపక శాఖ స్థలం క్రీడా స్థలంగా మార్చాలంటూ కలెక్టర్ కు వినతి

### సానుకూలంగా స్పందించిన కలెక్టర్

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ పరిధిలోని బాలాజీ నగర్ లో నిరుపయోగంగా ఉన్న అగ్ని మాపక శాఖ స్థలాన్ని శుభ్రపరచి యువతకు క్రీడా స్థలంగా ఉపయోగించు కోవడానికి శుభ్రం చేయాలంటూ కాలనీ యు-వత చేసిన విజ్ఞప్తికి జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. గుండ్ల భార్గవ్ రెడ్డి ఆధ్వర్యంలో కొందరు యువకులు వెళ్లి ప్రజావాణి లో తమ విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు. తమ కాలనీలో ఉన్న అగ్ని మాపక శాఖ స్థలంలో ఇంటి నిర్మాణ గణ వ్యర్థాలు, చెత్తా చెదారం తో నింపి వేస్తున్నారని,దీంతో పాములు కూడా సంచరిస్తూ ఉన్నాయని, దుర్గంధం వస్తుందని ఆ విజ్ఞాపన పత్రంలో పేర్కొన్నారు. దీనిపై స్పందించిన కలెక్టర్ అగ్ని మాపక శాఖ సిబ్బందిని స్థల పరిశీలన చేయాలని ఆదేశించారు.యువకుల అభ్యర్ధనను త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# ఘనాపూర్ ఆనకట్టుకు నీటిని విడుదల చేయాలి



కొల్చారం మేజర్ న్యూస్ : మెదక్ జిల్లాసోమవారం కలెక్టర్ రాహుల్ రాజ్ కి వినతి పత్రం అందించిన నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటిసునీత లక్ష్మారెడ్డి సింగూర్ డ్యాం నుండి నీటిని వెంటనే విడుదల చేయాలి వర్షాలు లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్న రైతులకు న్యాయం జరిగే విధంగా ఘనపురం ఆనకట్టకు నీటిని విడుదల చేసి మెదక్ రైతులను ఆదుకోవాలని మెదక్ కలెక్టర్ కార్యాలయం ప్రజావాణి హాలులో మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కి వినతిపత్రం అందజేసిన నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి, మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరిసుభాష్ రెడ్డి, మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన పెద్దగుండవెల్లి గ్రామస్థులు



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా పరిధిలోని దుబ్బాక మండలం పెద్ద గుండవెల్లి గ్రామానికి చెందిన 40 మంది గ్రామస్తులు రోడ్డు వెడల్పులో మాకు సమాచారం లేకుండా ఆర్ అండ్ బి అధికారులు మార్కింగ్ చేసి వెళ్లినారని తెలుపుతూ సోమవారం రోజున నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు అందజేశారు.ఈ సందర్భంగా పలువురు గ్రామస్థులు మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి ఇదే తతంగం జరుగుతుందని, మా గ్రామానికి వచ్చి ఇండ్లు పోయేవారికి న్యాయం చేసే విధంగా ఉండాలని ఉద్దేశంతో కలెక్టర్ ను కలవడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. లేని పక్షంలో ఎటువంటి ఆందోళన కైనా సిద్ధమని ముక్తకంఠంతో పెద్ద గుండవెల్లి గ్రామస్తులు తెలిపారు ఈ కార్యక్రమంలో ఇండ్లు కోల్పోయే బాధిత కుటుంబాలు పాల్గొన్నాయి.

# ఇందిరా మహిళాశక్తి విజయోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి





నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణంలోని సాయిబాబా ఫంక్షన్ హాల్ లో సోమవారం ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న నారాయ-ణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ మహిళా సాధికారత కోసం ఎంత దూరమైనా వెళ్తాం ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా మహిళల సహాయం చేస్తాం అని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు మహిళా సంఘాలకు సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టుల కేటాయింపు పై దృష్టి సారించాం మహిళా సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ముందుకు ఉంటుందనీ ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గిరిజ శేట్కర్ మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శేట్కర్, మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, తాహెర్ మండల అధ్యక్షులు, కౌన్సిలర్ వివేకానంద మాజీ ఎంపిటిసి పండరీ రెడ్డి స్వయం సహాయక సంఘం సభ్యులు ఐకెపి వివో లు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చేర్యాల ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడించిన ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు

## పట్టాలు ఇవ్వడం లేదంటూ ఆఫీస్ లో నిరసన

చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు ఇవ్వడంలో అధికా రులు జాప్యం చేస్తున్నారని లబ్దిదారులు మండి పడ్డారు. చేర్యాల మండల పరిధిలో పట్టాలు జారీ చేయకపోవడాన్ని నిరసిస్తూ ఇవాళ మధ్యాహ్నం లబ్దిదారులు ఎంపీడీవో కార్యాలయం ముందు నిరసన తెలిపారు. పట్టాలు ఇస్తాం.. పనులు ప్రారంభించాలి అధికారులు తెలుపడంతో ఉన్న ఇల్లును కూల్చేసుకున్నామని, ఇప్పుడు అధికారులు పట్టాలు ఇవ్వడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. అందులో భాగంగా లబ్దిదారులు చేర్యాల ఎంపీడీవో కార్యాలయం లోపలికి చొచ్చుకెళ్లారు. అధికారులు స్పందించి పట్టాలు ఇచ్చేవరకు బయటికి వెళ్లేది లేదని నిరసిస్తూ ప్లకార్డులతో నిరసన తెలిపారు. లబ్దిదారులు అంతా కార్యాలయంలో లోపలికి వెళ్లి కూర్చోవ డంతో అక్కడ ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.



# 42 శాతం బీసీలకు రిజర్వేషన్. కలనా! నిజమా! టిఎస్ టిపిసి మాజీ చైర్మన్ మఠము బిక్షపతి



వట్టిపల్లి. సూర్య మేజర్ న్యూస్.వట్పల్లి మండల కేంద్రంలో ఆదివారం నాడు, బిఆర్ఎస్ పార్టీ టీఎస్ టీపీసీ మాజీ చైర్మన్ మటం బిక్షపతి మాట్లాడుతూ, 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని ప్రభుత్వ మాట్లాడడం కలనా, నిజమా, అనిపిస్తుంది అన్నారు. విద్యాపరంగా,, ఉద్యోగ పరంగా, రాజకీయపరంగా, 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామనడం ఎంత మట్టుకు సమంజసం అన్నారు. 2018 ముందు 33% రిజర్వేషన్ కల్పిస్తామంటే, మొత్తం రిజర్వేషన్ 50% దాటకూడదని కోర్టు ఆదేశాలు ఇచ్చింది. గవర్నర్ ఆమోదం పొందడం, పార్లమెంట్ ఆమోదం పొందడం, రాష్ట్రపతి ఆమోదం పొందడం, ఇవి అన్ని సాకులే, కాలయాపన మాత్రమే అన్నారు.అన్ని ప్రజలు గుర్తిస్తున్నారు అని బిక్షపతి ఆరోపించారు. ఇట్టి కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజా పాలనపై దృష్టి పెట్టాలి

## : మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాల సాయిరాం



సిద్దిపేటమేజర్ న్యూస్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బేషన్సే కాదు బేసిక్స్ కూడా తెలియదని సిద్దిపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాల సాయిరాం,బి ఆర్ ఎస్ నాయకులు శ్రీహరి యాదవ్,కోల రమేష్ గౌడ్ అన్నారు.మండుటెండల్లో సైతం బిఆర్ఎస్ ప్రభుత్వం మత్తళ్ళు దూకిస్తే ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని ఎడారిలా మారుస్తుందని ఆరోపించారు.సిద్దిపేట జిల్లా కేంద్రంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బి ఆర్ ఎస్ నాయకులతో కలిసి వారు మాట్లాడారు.తెలంగాణ సమాజం పట్ల,నీటి వసతుల పట్ల కనీస అవగాహన లేని ముఖ్యమంత్రి తెలంగాణకు ఉండడం రాష్ట్ర ప్రజల దౌర్భాగ్యమన్నారు. రైతు ప్రయోజనాలను ఫణంగా పెడితే బి ఆర్ ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని కల్లపల్లి పంప్ హౌస్ వద్ద నీటి ఎత్తిపోతలు ప్రారంభించి రైతులకు నీరు అందివ్వాలని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వంలో ఏ రోజు కూడా రైతు మొగులుకు ముఖం పెట్టి చూడలేదని ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో రైతు వర్షాల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.కనీసం రైతులకు సరిపడా యూరియా కూడా అందించడం లేదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఎరువుల ధరను పెంచి రైతుల నడ్డి విరుస్తున్నాయని మండిపడ్డారు.రాష్ట్రంలో కాంగ్రెస్, బిజెపిలు ఒకరికి ఒకరు రక్షణ కవచంలా నిలుస్తున్నాయని అన్నారు.ఎప్పటికైనా రైతులకు రక్షణ కల్పించి రైతు సంక్షేమ పాలన కొనసాగించేది బిఆర్ఎస్ పార్టీ మాత్రమేనని గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలకు దగ్గరగా వస్తున్న ఇప్పటివరకు మార్కెట్ కమిటీ చైర్మన్ కూడా నియమించకపోవడం రైతుల పట్ల కాంగ్రెస్ కు ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందన్నారు.కేసీఆర్,హరీష్ రావుల నేతృత్వంలో ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక, రైతు వ్యతిరేక విధానాలను ప్రజల్లో ఎండగడతామని అన్నారు.తెలంగాణ ప్రాంతంపై,ప్రజలపై ఆంధ్ర నాయకుల అవహేళనలు ఎక్కువయ్యాయని వీటిని మానుకోవాలని నోరు అదుపులో పెట్టుకోవాలన్నారు.

ఇప్పటికైనా ప్రాజెక్టుల ద్వారా ప్రభుత్వం రైతులకు నీరు అందించాలని లేనిపక్షంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకత్వంలో మోటర్లు ఆన్ చేయడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎం కుర్చీ కాపాడుకోవడం గురించి ఆలోచించడం మాని ప్రజా పాలనపై దృష్టి సారించాలని హితవు పలికారు.ఈ మీడియా సమావేశంలో నంగునూర్ మండల పార్టీ అధ్యక్షులు లింగం గౌడ్, కౌన్సిలర్ సుందర్,నాయకులు మొహీజ్,ఎల్లయ్య,బాబు,సతీష్, ఆకుబత్తిని రాము,గోరేమియా తదితరులు పాల్గొన్నారు.

# పడాలపల్లి గ్రామంలో మేకల మల్లేష్ క్షేత్రంలో ఆయిల్ పామ్ ప్లాంటేషన్

## : మండల వ్యవసాయ అధికారి గంగ మల్లు

తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మండలం పడాల పల్లి గ్రామంలో సోమవారం మండల వ్యవసాయ అధికారి గంగమల్లు ఏ ఈ ఓ, సంతోష్ కుమార్, తో కలిసి ఆయిల్ పామ్ కంపెనీ ఫీల్డ్ ఆఫీసర్ నిశాంత్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆయిల్ పామ్ సాగుకు సబ్సిడీ అందిస్తుందన్నారు. చీడపీడల బెడద తక్కువగా ఉంటుందన్నారు. 30 ఏళ్ల వరకు ఆదాయం లభిస్తుంది అన్నారు. బై బ్యాక్ పద్ధతిలో కంపెనీ ఉత్పత్తిని కొనుగోలు చేసేందుకు ఒప్పందం చేసుకోవడం వల్ల పంట కొనుగోలు కు ఎటువంటి ఇబ్బంది లేదన్నారు. ఆయిల్ పామ్ తోటలో అంతర్ పంటలు వేసుకొని కూడా ఆదాయం పొందవచ్చు అన్నారు. ఆయిల్ పామ్ సాగు చేసే ఎస్సీ ఎస్టీ రైతులకు డ్రిప్ సిస్టం కు 100% సబ్సిడీ కాగా బీసీలకు 90%, ఇతరులకు 80% రాయితీ లభిస్తుందన్నారు. తక్కువ పెట్టుబడి తో ఎక్కువ ఆదాయం పొందవచ్చు అన్నారు కావున మండలంలోని ఆసక్తిగల రైతులు విషయాల కొరకు ఫోన్ నెంబర్ 8977725910 సంప్రదించగలరు. మండల వ్యవసాయ అధికారి గంగ



మల్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఏఈఓ సంతోష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

# పప్పు దినుసుల సాగుకు ప్రోత్సాహకం



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్: పప్పు దినుసుల సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని ఇంఛార్జి వ్యవసాయ అధికారి కృష్ణ అన్నారు. సోమవారం పెద్దశంకరంపేట మండలానికి జాతీయ ఆహార భద్ర పథకం (ఎన్ఎఫ్ఎస్ఎం) ద్వారా మంజూరైన 250 మినుము (4 కిలోలు) బ్యాగులను రైతులకు ఏఓ అందజేశారు. మండలంలో పప్పు దినుసుల సాగును పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని, రైతులు అంతరపంటగా సాగు చేసుకోవడం వల్ల ఆర్థికంగా లాభాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఏఈఓలు వినీత్. అఖిల్ హుస్సేన్, మమత తదితరులున్నారు.


# మద్రాస్ ఐఐటీ తో చింతమడక పాఠశాల భాగస్వామ్యం




సిద్దిపేట రూరల్ మేజర్ న్యూస్: ఐఐటి మద్రాస్ తో చింతమడక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భాగస్వామ్యం పొంది, విద్యార్థులకు శిక్షణ ఐఐటి మద్రాస్ నుంచి ఇవ్వడానికి పాఠశాలలతో ఒప్పందం కుదిరిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, రూరల్ మండల ఎంఈఓ కొత్త రాజిరెడ్డి సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు నేడు ఉత్తమ ఫలితాల సాధనలో ముందున్నాయన్నారు. అందుకు పోటీ తత్వంతో బోధించే ఉపాధ్యాయులు అదేవిధంగా చురుకుదనంతో ముందుకు సాగుతున్న విద్యార్థులు ఉండడంతో ప్రభుత్వ పాఠశాలలు ఉత్తం ఫలితాలు సాధిస్తున్నాయన్నారు. అదేవిధంగా ఈ స్కూల్ కనెక్ట్ ప్రోగ్రాం ద్వారా పదో తరగతి విద్యార్థులకు రకరకాల ఫౌండేషన్ కోర్సులు 8 వారాల నిర్ణీత కాలంతో పూర్తి చేయవచ్చని తెలిపారు. ఈ కోర్సులో భాగంగా మద్రాస్ ఐటీ ప్రొఫెసర్లు విద్యార్థులకు పాఠాలు బోధిస్తారని విద్యార్థులకు ఇది ఒక మంచి అవకాశం అని చెప్పుకొచ్చారు. పూర్తయిన తర్వాత ఐఐటి మద్రాస్ నుంచి సర్టిఫికెట్ వస్తుందన్నారు. ఈ సర్టిఫికెట్ తో భవిష్యత్తులో విద్యార్థులు వివిధ కోర్సుల్లో చేరడానికి ప్రోత్సాహకారంగా పనిచేస్తుందని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ స్కూల్ కనెక్ట్ కార్యక్రమంలో అనేక పాఠశాలలు తమ పేరును నమోదు చేసుకోవడం జరిగిందని అందులో చింతమడక పాఠశాల కూడా ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు బాలరాజు, అజీజ్, రాందాస్, శ్రీహరి, రామ్ రెడ్డి, సత్తయ్య, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ స్వామి, మనీషా, కృష్ణవేణి లు విద్యార్థుల అభివృద్ధికి మంచి అవకాశం అని క విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

# రామాయంపేట మహంకాళి ఆలయ..

## నూతన పాలకవర్గం ఎంపిక



రామాయంపేట మేజర్ న్యూస్ : రామాయంపేట మహంకాళి దేవాలయ నూతన పాలకవర్గాన్ని దేవాదాయ శాఖ సోమవారం నియమించింది. ఈ మేరకు 12 మందితో కూడిన సభ్యులను నియమిస్తూ ఈ సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. మూడేళ్ల క్రితమే పాలకవర్గం గడువు ముగిసింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన పిదప కొత్త సభ్యుల ఎంపికను టీపీసీసీ కార్యదర్శి సుప్రభాత రావు,మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ సూచన మేరకు దేవాదాయ కమిషనర్ కు పంపించారు. ఈ మేరకు రాష్ట్ర దేవాదాయ శాఖ సోమవారం కొత్త సభ్యుల నియామకాన్ని విడుదల చేసింది. సభ్యులుగా దోమకొండ యాదగిరి,సామల రవి,రమావత్ మంజుల,మంగలి సత్తయ్య,బీర రామచంద్రం,గూడాల లింగం,భూమ కిషన్,దారం సంతోష్,అనిత,బైరం స్వప్న,పిట్ల ప్రకాష్,మర్కు గంగారాం లు ఉన్నారు.కాగా ఇందుకు కృషిచేసిన మంత్రులు కొండా సురేఖ,దామోదర రాజ నరసింహ,మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్,మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు లకు టీపిసిసి కార్యదర్శి సుప్రభాతరావు కృతజ్ఞతలు తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ భూమి పూజ చేసిన

## ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మండల పరిధిలోని అంత్వర్ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నెరవేర్చాలనే ఉద్దేశంతో గూడు లేని వారి గోస తీర్చడానికి ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలని ఉద్దేశంలో భాగంగా సోమవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణా భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోనీ ప్రతి ప్రతి ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇల్లు



ఇచ్చే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే అన్నారు‌ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు ఈ సంవత్సరం నియోజకవర్గనీకీ 3500 ఇండ్లను మంజూరు చేసిందని ఈ ఇండ్ల నిర్మాణాలు పూర్తయిన వెంటనే అదనంగా 1000 మంజూరు అవుతాయని పేర్కొన్నారు ఇల్లు రాలేదని ఎవరు అందులో చెందాల్సిన అవసరం లేదని విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి



ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని తెలియజేశారు మొదటి విడతలో ఇల్లు మంజూరైన వారు తక్షణమే తమ ఇండ్ల నిర్మాణాలు చేపట్టిన పూర్తి చేసుకోవాలన్నారు నిర్మాణ దశలను బట్టి సకాలంలో బిల్లులు వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు, ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులకు ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందజేస్తుందన్నారు ఇందిరమ్మ మంజూరు అయి ఇంటి నిర్మాణానికి డబ్బులు లేని పేదలకు మహిళా సంఘాల నుంచి లక్ష రూపాయల రుణం ఇస్తున్నట్టు ఈ అవకాశాన్ని నిరుపేదలు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే కోరారు అనంతరం గ్రామంలో నూతన సీసీ రోడ్డు నిర్మాణనికి భూమి పూజ చేసినా ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్ మాజీ ఎంపిటిసి పండరి రెడ్డి సంగమేశ్వర్ పాటిల్ ప్రసన్న జ్ఞానేశ్వర్ రెడ్డి శంకర్ ముదిరాజ్ తదితర ముఖ్య నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఆయిల్ ఫామ్ సాగు తో

## రెట్టింపు ఆదాయం : ఏవో జావిద్



రేగోడు మేజర్ న్యూస్: ఆయిల్ ఫామ్ సాగుతో రైతులు అధిక రెట్టింపు ఆదాయం పొందొచ్చు అని ఏవో జావిద్ అన్నారు. సోమవారం రేగోడు మండలం లోని మర్పల్లి వ్యవసాయ క్షేత్రాల్లో ఆయిల్ ఫామ్ పంటలను ఉద్యానవన అధికారి సంతోష్ తో కలిసి పరిశీలించారు. ఏవో మాట్లాడుతూ ఒక్క ఎకరా వరి సాగుతో నాలుగు ఎకరాల ఆయిల్ ఫామ్ తోట సాగు చేసుకోవచ్చని రైతులకు సూచించారు.ఏలాంటి మధ్యవర్తిత్వం లేకుండా నేరుగా కంపెనీ వాళ్ళేఫామ్ ఆయిల్ గెలలను కొనుగోలు చేస్తారని ఎకరానికి 57 చెట్లు వేసు కోవచ్చని ఒక చెట్టు 200 రూపాయలు ఉంటే ప్రభుత్వం 20 రూపాయలకే రైతులకు అందించడం జరుగుతుందని మరియు డ్రిప్ లో కూడా ఎస్సీ ఎస్టీ రైతులకి 100% బీసీ రైతులకు 90% శాతం ఓసి రైతులకి 80% సబ్సిడీ లభిస్తుందని, పామాయిల్ వేసుకున్న రైతులకు రైతుబంధు తో పాటు సంవత్సరానికి 4200 ఎకరానికి సాగు ఖర్చుల కింద ప్రభుత్వం ఇస్తుందని ఏవో పేర్కొన్నారు.

# బోరంచ నల్ల పోచమ్మ బోనాలు కార్యక్రమంలో పాల్గొన్న

## ఎమ్మెల్యే సతీమణి అనుపమ రెడ్డి,డిసిసి ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి

నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోనీ మనూరు మండల్ బోరంచ గ్రామంలో నల్ల పోచమ్మ తల్లి ఆలయంలో ఆషాడం మాస బోనాల వేడుకలో ఆలయ కమిటీ గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఆదివారం పాల్గొని పోచమ్మ తల్లి దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు తీసుకొని నారాయణఖేడ్ ప్రజలు ఎల్లప్పుడూ బాగుండాలని ఆ అమ్మవారిని కోరుకున్న ఎమ్మెల్యే సతీమణి పట్లోళ్ల అనుపమ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి వారికి శాలువా కప్పి సన్మానించిన ఆలయ కమిటీ చైర్మన్ గ్రామస్తులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆషాడం మాస నల్ల





పోచమ్మ తల్లి బోనాల కార్యక్రమం నిర్వహించినందుకు గ్రామస్తులకు శుభాకాంక్షలు తెలియజేసిన డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి మరియు ఎమ్మెల్యే సంజీవరెడ్డి సతీమణి పట్లోళ్ల అనుపమ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట ఆలయ కమిటీ చేర్మెన్ మల్లన్న ఈవో మాజీ సర్పంచ్ బ్రహ్మానంద రెడ్డి వెంకట్ రెడ్డి మల్ రెడ్డి రమేష్ మోహన్ రెడ్డి నర్సింహా రెడ్డి మతిన్ రాజు బక్కన్న నర్సింలు గ్రామ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు శిక్షణా తరగతులు

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా లో ఈ నెల జులై 18,19 తేదీల్లో వర్కింగ్ జర్నలిస్టు లకు రెండు రోజులపాటు మొదటి దఫా శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలంగాణ మీడియా అకాడమీ హైదరాబాద్ కార్యదర్శి సోమవారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు.గత ఐదు సంవత్సరాలనుండి కొత్తగా జర్నలిస్టులుగా చేరి వివిధ పత్రికల్లో.. ఎలక్ట్రానిక్ మీడియా రంగాల్లో జర్నలిస్టులుగా పనిచేస్తున్న వారికి ప్రాధాన్యత గా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. మొదటి దఫా లో 50 మంది జర్నలిస్టు లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందనీ, జర్నలిజం రంగం లో నిష్ణాతులైన ప్రముఖులు శిక్షణ ఇస్తారన్నారు.. సిద్దిపేట జిల్లా కేంద్రం లోని బైపాస్ రోడ్డు లోఉన్న టి టి సి భవన్ ఎదురుగా ఉన్న విపంచి ఆడిటోరియం లో శిక్షణా తరగతులు జరుగుతాయన్నారు. శిక్షణ తీసుకోవాలనే ఆసక్తి ఉన్న జర్నలిస్టులు జులై 16 మధ్యాహ్నం 2 గంటల లోగా తమ దరఖాస్థులను సిద్దిపేట కలెక్టరేట్ లో ఉన్న డి పి ఆర్ ఓ కార్యాలయం లో అందజేయాలన్నారు. ఎంపిక చేసిన జర్నలిస్టులకు ఇవ్వడం జరుగుతుందనీ తెలిపారు..గుర్తింపు పొందిన తెలుగు ఎలక్ట్రానిక్ మీడియా, పత్రికా రంగాల్లో పనిచేస్తున్న వారికి ఈ శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. రెండు రోజులు శిక్షణా తరగుతులకు హాజరైన జర్నలిస్టులకు మాత్రమే మీడియా అకాడమీ నుండి సర్టిఫికేట్లు ఇవ్వడం జరుగుతుందన్నారు.

# కట్ట మైసమ్మ బోనాల కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గ మున్సిపల్ పట్టణంలోని కట్ట మైసమ్మ దేవాలయంలో అంగరంగ వైభవంగా నిర్వహించిన బోనాల కార్యక్రమానికి ఆదివారం హాజరై అమ్మవారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించిన నారాయణఖేడ్ ప్రజలు ఎల్లప్పుడు బాగుండాలని అమ్మవారిని కోరుకున్న మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట వారి కూతురు టిఆర్ఎస్వి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మహారెడ్డి శ్రేయ రెడ్డి మాజీ జెడ్పిటిసి లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పరశురాం, కురుమ సంఘం తాలూకా అధ్యక్షులు ప్రభాకర్ కురుమ, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పటేల్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ అభిషేక్ షెత్కార్, మాజీ సర్పంచ్ సంగప్ప నాయకులు సంతోష్ కురుమ, సతీష్ ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ చెక్కులను అందజేసిన మాజీ ఎమ్మెల్యే

కల్హేర్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కల్హేర్ మండలం అల్లిఖాన్ పల్లి గ్రామానికి చెందిన లక్ష్మి ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు మరియు సిర్గాపూర్ మండలం వాసర్ గ్రామానికి చెందిన ఉషా బాయి ఆసుపత్రి వైద్య ఖర్చులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు ఆదివారం అందజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట వారి కూతురు టిఆర్ఎస్వి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మహారెడ్డి శ్రేయ రెడ్డి మాజీ జెడ్పిటిసిలు నరసింహారెడ్డి, లక్ష్మీబాయి రవీందర్ నాయక్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పరశురాం, కురుమ సంఘం తాలూకా అధ్యక్షులు ప్రభాకర్ కురుమ పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పటేల్, రామ్ సింగ్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ అభిషేక్ షెత్కార్ మాజీ సర్పంచ్ సంగప్ప, నాయకులు నారాయణ సంతోష్ కురుమ, సతీష్ ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వందరోజుల ప్రణాళిక కార్యక్రమాలపై ఉన్నతాధికారి ఆరా

## - 43వ రోజుకు చేరిన ప్రణాళిక కార్యక్రమాలు

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో 43 రోజులుగా కొనసాగుతున్న 100 రోజుల ప్రణాళిక కార్యక్రమాలను ఆర్ డి ఎం ఏ అధికారి శ్రీనివాసరావు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీలోని పలు వార్డులలో పర్యటించి, డంపింగ్ యార్డ్ ను సిబ్బంది చేపడుతున్న పరిశుభ్రత పనులను మున్సిపల్ సిబ్బందితో కలిసి పర్యవేక్షించారు. అనంతరం డంపు యార్డు, వైకుంఠధామం, తెలంగాణ క్రీడా ప్రాంగణాలను పరిశీలించారు. ప్రణాళిక కార్యక్రమాలతో వార్డులను స్వచ్ఛతగా మార్చాలన్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం ఉండాలన్నారు. నిరంతరం జరుగుతున్న కార్యక్రమాలపై అధికారులు పర్యవేక్షించాలి అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిషన్, మేనేజర్ మల్లికార్జున్ స్వామీ, ఆర్వో నర్సింలు, డి ఈ సత్యనారాయణ, ఏఈ కిష్టయ్య, శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్, బిల్ కలెక్టర్లు, వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.



# మెదక్ జిల్లా రైతులను ఆదుకోండి : ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి





కొల్చారం మేజర్ న్యూస్ : వర్షాలు కురియక ఇబ్బందులకు గురవుతున్న రైతుల బాధలను అర్థం చేసుకొని సోమవారం మెదక్ కలెక్టర్ తో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని కలెక్టర్ రాహుల్ రాజ్ కి ఘనపూర్ ఆనకట్టుకి నీటిని విడుదల చేసి మెదక్ జిల్లా రైతులను కాపాడాలి అనే ఉద్దేశంతో కలెక్టర్ రాహుల్ రాజ్ కి వినతి పత్రం అందించి నా ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి తో పాటు మెదక్ మాజీ ఎమ్మెల్యే మెదక్ జిల్లా బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు పద్మాదేవేందర్ రెడ్డి మాజీ ఎమ్మెల్సీ షేర్ సుభాష్ రెడ్డి మరియు కొల్చారం మండల అధ్యక్షులు గౌరీ శంకర్ ముత్యం గారి సంతోష్ వేమారెడ్డి కొల్చారం అధ్యక్షుడు దుర్గ ప్రసాద్ గౌడ్ పోతంశెట్టిపల్లి సిద్ధిరాములు మాజీ సర్పంచ్ కొమ్ముల యాద గౌడ్ చిట్యాల యాదయ్య సీనియర్ లీడర్ ముత్యం ప్రవీణ్ కుమార్ రవితేజ రెడ్డి బాగా రెడ్డి యండుగల కృష్ణ బండి శీను మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ లో పాల్గొన్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి







నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణ పరిధిలోని చిరు వ్యాపారులతో కలిసి స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో సోమవారం పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నారాయణఖేడ్ పట్టణంలో ఎక్కువ మంది ప్రజలు చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని వారికోసం ప్రభుత్వం మరియు మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ప్రోత్సహించే విధంగా ఉండాలని స్వీట్ ఫుడ్ అనే కార్యక్రమాన్ని ముందుకు తీసుకొచ్చమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు తదనంతరం ఎమ్మెల్యే పలు చిరు వ్యాపారుల వద్ద కు వెళ్లి వారి ఉపాధి ఎలా ఉందో అని అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శెట్కర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, కౌన్సిలర్లు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి : జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ట్రైనీ లైసెన్స్ సర్వేయర్ల పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని తన చాంబర్లో సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి విడతగా మే 26వ తేదీ నుండి జులై 26 వరకు సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో జరుగుతున్న ట్రైని లైసెన్సుడ్ సర్వేయర్స్ కు ఈనెల 27 మరియు 28వ తేదీలలో సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని అందుకు సంబంధిత అధికారులు అన్ని సిద్ధం చేయాలని సూచించారు. 27న ఉదయం 10:00 గంటల నుంచి 1:00 వరకు, మరియు 2:00 గంటల నుండి 5:00 గంటల వరకు 28వ తేదీన ఉదయం 10 గంటల నుండి సాయంత్రం వరకు ప్రాక్టికల్స్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని అన్ని ఏర్పాటు పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎడి సర్వే ల్యాండ్ రికార్డ్స్ వినయ్ కుమార్, డిపిఓ దేవకీదేవి, మున్సిపల్ అధికారులు, ఎస్ఇ ఎలక్ట్రిసిటీ, సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, పోలీస్ మరియు వైద్యశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి : ఎంఈఓ

యాదగిరి వెల్దుర్తి ,మేజర్ న్యూస్: విద్యార్థులు ప్రత్యేక ప్రణాళికతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఎంఈఓ యాదగిరి అన్నారు. సోమవారం కట్లే సత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ ద్వారా పదవ తరగతిలో మండల స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన భావనను, రెండో స్థానంలో నిలిచిన హనుమాద్రి చంద్ర వర్ధన్, మూడో స్థానంలో నిలిచిన జగ్గ శ్రీ చరణ్ లకు నగదు ప్రోత్సాహకాలను, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అలాగే జిల్లా స్థాయిలో కామిక్ అండ్ డ్రాయింగ్ కాంపిటేషన్ యందు ప్రథమ స్థానం పొందిన శ్రీ కీర్తన ను, ఆరు నుంచి పదవ తరగతి వరకు వార్షిక పరీక్షల్లో మొదటి, రెండవ, మూడవ స్థానాలు వచ్చిన విద్యార్థులను సన్మానించారు. విద్యార్థులు కష్టపడి చదివి గ్రామానికి పేరు తేవాలని మరియు ప్రతి సంవత్సరం ఇదే మాదిరిగా పదవ తరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన విద్యార్థులకు కట్లే నరేందర్ నగదు ప్రోత్సాహకలు అందజేస్తున్నారని, ఆయన చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమాన్ని ఎంపిక చేసుకొని విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారని నరేందర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, నరసింహారెడ్డి, అమూల్య, శైలజ, పద్మజ, వెంకట్ రెడ్డి,వాణిశ్రీ,జయసుధ, విజయ్, ప్రశాంతి దేవి,రేణుక దేవి,రాము , ఉపాధ్యాయులు , కట్లే సత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షులు స్వరూప, వైస్ చైర్మన్ విజయలక్ష్మి మరియు నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి : జిల్లా కలెక్టర్.....హైమావతి



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ప్రజావాణి ఆర్జీల పరిష్కారానికి ప్రాధాన్యత నివ్వాలని జిల్లా కలెక్టర్ హైమావతి అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా ఐడిఓసి లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు లోకల్ బాడీస్ గరిమా అగ్రవాల్, అదనపు కలెక్టర్ రెవిన్యూ అబ్దుల్ హమీద్ లతో కలిసి ప్రజల నుండి వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమానికి 253 అర్జీలు వచ్చినాయి. అంతకుముందు జిల్లా అధికారులతో నిర్వహించిన రివ్యూలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమం ద్వారా స్వీకరించిన ప్రతి దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యతనిచ్చి కచ్చితంగా వారం రోజుల్లోగా పరిష్కరించలన్నారు. అలాగే శనివారంలోగా దరఖాస్తులను ఆన్లైన్లో పొందుపరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగరాజమ్మ, కలెక్టరేట్ ఏవో, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన

**- ముఖ్య అతిథులుగా పాల్గొన్న గడ్డపోతారం మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య, మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్**



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని వావిలాల గ్రామంలో సోమవారం మెడిసిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని కమిషనర్ వెంకటరామయ్య, మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ... పేద మధ్యతరగతి ప్రజల కోసం ఆసుపత్రి యాజమాన్యం ఉచితంగా వైద్య సేవలు అందించేందుకు శిబిరాలు నిర్వహించడం గొప్ప విషయం అన్నారు.వారి సేవలను అభినందించారు. ఈ సందర్భంగా శిబిరంలో పాల్గొన్నారు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా వైద్య బృందంతో కలిసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆసుపత్రి డాక్టర్లు, సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మనస్తాపంతో యువకుడు ఆత్మహత్య



కొండాపూర్ మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలంలోని తెర్పోల్ విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన బోయిని ప్రసాద్ (వయసు 33), తండ్రి కిష్టయ్య, జూలై 13, 2025 (శనివారం) రాత్రి 9:15 గంటల సమయంలో తన నివాసంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. బోయిని ప్రసాద్ కు తొమ్మిదేళ్ల క్రితం అదే గ్రామానికి చెందిన ప్రవళిక (తండ్రి శంకరయ్య)తో వివాహం జరిగింది. దంపతులకు ఇద్దరు ఆడపిల్లలు, ఒక కుమారుడు ఉన్నారు. అయితే నాలుగు నెలల క్రితం దంపతుల మధ్య కుటుంబ సమస్యలు తలెత్తడంతో ప్రవళిక తన ముగ్గురు పిల్లలను తీసుకుని తల్లి ఇంటికి వెళ్లిపోయింది. అప్పటినుండి బోయిని ప్రసాద్ ఒంటరిగా ఉంటున్నాడు

భార్య గత నాలుగు నెలలుగా తిరిగి ఇంటికి రాకపోవడం, కుటుంబం పట్ల విభేదాలు తీవ్రమవడంతో మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నాడు ఈ ఘటనపై కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొండాపూర్ ఎస్ఐ సోమేశ్వరి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.